ఈర్య హత్య కారకులను శిక్షించాలి

- కాంగ్రెస్ గూండాలే హత్య చేశారు.. పైగా వారే కేసు పెట్టారు..
- మాజీ మంత్రి అజయ్ ఆరోపణ
- మృతుడి కుటుంబానికి పరామర్శ


ఈర్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం, జూన్ 4 : బీఆర్ఎస్ కార్యకర్త ఈర్య హత్యకు కారకులైన కాంగ్రెస్ గూండాలను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని శివాయిగూడెంలో కాంగ్రెస్ గూండాల దాడిలో హత్యకు గురైన ఈర్య కుటుంబాన్ని మంగళవారం ఆయన ఈర్య నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హత్యా రాజకీయాల సంస్కృతి మంచిది కాదని అన్నారు. తమ బీఆర్ఎస్ కార్యకర్తను కాంగ్రెస్ గూండాలే హత్య చేసి ఆపై వారే తిరిగి కేసులు పెట్టారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించిందని గుర్తుచేశారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులు, కక్షసాధింపు చర్యలపైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈర్య కుటుంబానికి తమ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, అజ్మీరా వీరూనాయక్, కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి, పసుమర్తి రామ్మోహన్, చెరుకూరి ప్రదీప్, కన్నం ప్రసన్నకృష్ణ, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, ముక్కల రాజేశ్, బిక్కసాని జశ్వంత్, కొత్త వెంకటేశ్వరరావు, మోతారపు సుధాకర్, రవి నాయక్, షకీన, ఉస్మాన్, వాంకుడోతు సురేశ్, కాంపాటి రవి, దేవభక్తుని కిశోర్, తౌసిఫ్, ఫిరోజ్, అశోక్, రామాంజనేయులు, అబ్బాస్, వెంకట్, రవి, రాములు, రాజు, సూర్య, నంద్యాలాలు, లాల్‌సింగ్, సైదా, నాగు, లక్ష్మణ్, వెంకటన్న, రాందాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతకాని, జూన్ 4: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతంపేట గ్రామానికి చెందిన జే వీరయ్య(45) గత నెల 7వ తేదీన సీతంపేట నుంచి నాగులవంచకు ద్విచక్రవాహనంపై వస్తుండగా వాహనం అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. నాటి నుంచి ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జూన్ 4 తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి భార్య వెంకట్రావమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

వైరాటౌన్, జూన్ 4 : కుటుంబ కలహాలు తాళలేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. వైరాలోని ఫిషరీస్ కాలనీకి చెందిన షేక్ రహీం కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై వైరా రిజర్వాయర్ వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న వైరా పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విత్తనషాపులో తనిఖీ చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

సాగుకు సరిపడా విత్తనాలు..

కూసుమంచి డివిజన్ ఏడీఏ విజయచంద్ర

ఖమ్మం రూరల్, జూన్ 4: వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కూసుమంచి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎస్ విజయచంద్ర తెలిపారు. మంగళవారం మండలంలోని తల్లంపాడు గ్రామంలో ఉన్న విత్తన షాపులను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ఏ ఒక్క రైతుకు విత్తనాల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విత్తనాలు కొనే సమయంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వీ నాగేశ్వరరావు, ఏఈవో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుతెలియుచుంటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ భారతి**, W/o : కోళ్ళ, **వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : పుతానితండ గ్రామము, రఘునాథపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండల పరిధిలోని, ఈర్లపుడి రెవిన్యూ గ్రామ పరిధిలోని, పుతానితండ గ్రామ పంచాయితి పరిధిలోని, పుతానితండ గ్రామ కంఠం నందు గల అసెస్మెంట్ నెం. 174, ఇ.నెం. 2-74, విస్తీర్ణం. 167.73 చ॥గ॥ లేక కత్వమానం 140-23 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. Roof House నిర్మాణ వైశాల్యం. 607.18 చ॥అ॥., R.C.C. Roof Toilets నిర్మాణ వైశాల్యం. 30.32 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా **దాక్యుమెంట్ నెం. 1960/2024** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు**: బానోత్ బలరాం గారి ఇల్లు, **పడమర** : గ్రామ పంచాయితి రోడ్డు, **ఉత్తరం** : గ్రామ పంచాయితి రోడ్డు, బానోతు రమేష్ మరియు బానోత్ క్రిష్ణ గార్ల ఇల్లు, **దక్షిణం** : బానోత్ హరిక్రిష్ణ గారి భాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పీవోకు సమస్యలకు వివరిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

సింగరేణి కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిటౌన్, జూన్ 4 : సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ, పీవీఎన్ఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం జీవీఆర్ఓసీ పీవో ప్రహ్లాద్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి కోరారు. జేవీఆర్ఎస్‌సీలో డంపర్స్ పార్కింగ్, డంపర్స్ రిపేర్ స్ప్రేర్ పాట్లు, ఓసీ ఉద్యోగులకు ప్లేడేను ఏర్పాటు చేయాలని వివరించారు. ఓవర్‌మ్యాన్‌రూం, ఎక్స్‌టెన్సన్, సింగరేణి క్వార్టర్‌లో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయడం, కమ్యునిటీహాల్ నిర్మాణం, ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల కుటుంబాల కోసం ఓ సూపర్‌బజార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దీనికి స్పందించిన పీవో త్వరలో అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు యర్రా భట్టివిక్రమార్క, క్రాంతికుమార్, రామారావు, యర్రా భాస్కర్, నాగప్రసాద్, సురేశ్, ఐవీ రెడ్డి, రామస్వామి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విత్తనాలు ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు

తిరుమలాయపాలెంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖాధికారులు

తిరుమలాయపాలెం, జూన్ 4: ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని కూసుమంచి ఏడీఏ విజయచంద్ర అన్నారు. మండలంలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, దమ్మాయిగూడెం గ్రామాల్లోని ఎరువులు, విత్తన దుఖాణాల్లో మంగళవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాల్లో స్టాక్ రిజస్టర్లు, కంపెనీ లైసెన్స్‌లు, జీవోటీలను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని దుఖాణ యజమానులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామిరెడ్డి, ఏఈవోలు బాలకృష్ణ, నవనీత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీసీ, మహిళా రిజర్వేషన్లపై పరిశోధన

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 4: 'వెనుకబడిన కులాలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంతో వారు రాణించలేకపోవడం – సామాజిక ఉద్యమాల్లో మహిళలు పాల్గొంటున్నప్పటికీ వారికి రాజకీయ ప్రాతినిధ్యం లభించకపోవడం' అనే అంశంపై కొణిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన ఇనుకొండ రవీంద్రం పరిశోధన చేశారు. ఇందుకుగాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నుంచి ఇటీవల ఆయన పీహెచ్‌డీ అందుకున్నారు.

8న లోక్‌అదాలత్

కొత్తగూడెం టౌన్, జూన్ 4: జిల్లా కోర్టులో ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్ ప్రక్రియ

ఖమ్మం రూరల్, జూన్ 4: మండల పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే కౌంటింగ్ కేంద్రానికి ఏజెంట్లు, అధికారులు, సిబ్బంది తాకిడి ప్రారంభమైంది. ఉదయం 5 గంటలకు ర్యాండమైజేషన్ ప్రకియ ద్వారా ఆయా కౌంటింగ్ హాళ్లకు అధికారులను ఎంపిక చేశారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఆర్వో, కలెక్టర్ వీపీ గౌతమ్, ఎన్నికల పరిశీలకులు డాక్టర్ సంజయ్ జీ కోల్టే, ఇతర పరిశీలకులు, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో కలిసి పర్యవేక్షణ చేశారు. ఉదయం 8 గంటలకు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, మధిర, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం ఓట్ల లెక్కింపుకు ఏడు ప్రత్యేక కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన మరో హాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. సీసీ కెమెరాల నిఘాలోనే కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్నం లోపే ట్రెండ్స్ బయటకు రావడంతో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. ఎలాంటి ఆందోళనలు, నిరసనలకు తావులేకుండా కౌంటింగ్ ప్రక్రియ ముగియడంతో యంత్రాంగం ఉపిరిపీల్చుకున్నది.

కౌంటింగ్ హాల్‌లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

మండలి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం!

- నేడు ఉదయం 8గంటల నుంచి మొదలు
- తొలుత అన్ని బ్యాలెట్ పత్రాల కట్టల కార్యక్రమం
- మధ్యాహ్నం నుంచి తొలి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు
- ఒక్కో రౌండ్‌లో 96 వేల ఓట్ల లెక్కింపు
- నాలుగు రౌండ్లలో తేలనున్న తొలి ప్రాధాన్యతా ఓట్ల లెక్క
- చెల్లిన ఓట్లలోంచి గెలుపు కోటా నిర్ధారణ
- ఫలితం తేలకుంటే రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు
- 36 గంటలకు పైగానే కౌంటింగ్ సమయం
- కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్
- పకడ్బందీగా లెక్కింపు, ఏర్పాట్లు పూర్తి : ఆర్ఓ హరిచందన

ఓట్ల లెక్కింపు కేంద్రం

నల్లగొండ ప్రతినిధి, జూన్ 4 (నమస్తే తెలంగాణ) : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. నల్లగొండ పట్టణ శివారులోని ఎ.దుప్పలపల్లి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 8గంటల నుంచి లెక్కంపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం నాలుగు కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేశారు. ఒక్కో హాల్‌లో 24 టేబుళ్లపై లెక్కింపు కొనసాగుతుంది. ముందుగా బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టే కార్యక్రమాన్ని చేపడుతారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇదే కొనసాగవచ్చని అంచనా. అనంతరం ఓట్ల లెక్కింపు మొదలు కానుంది. ఒక్కో రౌండ్‌లో 96వేల ఓట్ల చొప్పున ప్రథమ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇలా మొత్తం నాలుగు రౌండ్లలో పోలైన 3,36,005 ఓట్లను లెక్కించనున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితోపాటు మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాగా.. కౌంటింగ్‌కు అధికారులు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక ఓట్ల లెక్కింపు ప్రాంతంలో 144 సెక్షన్ ఏర్పాటు చేస్తూ మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. పూర్తిగా సీసీ టీవీల పర్యవేక్షణలో నిఘా కొనసాగనుంది. మరోవైపు నేటి కౌంటింగ్ కోసం మంగళవారం సాయంత్రం నుంచే జిల్లా కేంద్రంలో సందడి మొదలైంది. అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లు, వారి కార్యకర్తలు, అభిమానుల రాకతో హోటళ్లు, లాడ్జీలన్నీ కిక్కిరిసిపోయాయి.

ముందుగా బండిల్స్ ప్రక్రియ

నాలుగు కౌంటింగ్ హాళ్లలో ఒక్కో హాల్‌లో 24 టేబుళ్ల చొప్పున మొత్తం 96 టేబుళ్లపై లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. వీటిపై ముందుగా బ్యాలెట్ పత్రాలను కట్టలు కట్టే కార్యక్రమం చేపడుతారు. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. 605 పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన బ్యాలెట్ బాక్సులను వరుస క్రమంలో టేబుల్‌కు ఒకటి ఇచ్చి ఓపెన్ చేస్తారు. బ్యాలెట్ బాక్సుల్లోని బ్యాలెట్ పేపర్లను టేబుల్‌పై కుప్పగా పోసి 25 పేపర్లను ఒక కట్టగా చేసి బండిల్స్ చేస్తారు. పోస్టల్ బ్యాలెట్లను కూడా ఇదే సమయంలో వీటితో కలిపేస్తారు. ఎప్పటికప్పుడు వీటన్నింటినీ తీసుకెళ్లి ఓ పెద్ద డ్రమ్ములో వేస్తారు. బండిల్ కార్యక్రమం పూర్తయ్యాక లెక్కింపు మొదలు కానుంది. అయితే.. బండిల్ కట్టేందుకే కనీసం ఐదు నుంచి ఆరు గంటల సమయం పట్టొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇది కొనసాగుతుండవచ్చని అంచనా. ఆ తర్వాతే అసలు ఓట్ల లెక్కింపు మొదలు కానుంది. తొలి ప్రాధాన్యత ఓట్లను ముందుగా లెక్కిస్తారు. లెక్కింపునకు రెండు రోజుల సమయం పట్టవచ్చని భావిస్తున్న అధికారులు షిఫ్టులుగా సిబ్బందిని నియామకం చేశారు. సమయంతో సంబంధం లేకుండా ఒక్కో ప్రక్రియ ముగిసే వరకు ఒక షిఫ్ట్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని తెలిసింది. ఇక ఇదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్లకు కూడా షిఫ్టుల వారీగా పాస్‌లు జారీ చేశారు.

సాయంత్రానికి తొలి ఫలితం..

బ్యాలెట్ పేపర్లన్నింటినీ 25 చొప్పున కట్టలు కట్టడం పూర్తి చేశాక తొలి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఒక్కో టేబుల్‌కు 40 కట్టల చొప్పున మొత్తం వెయ్యి ఓట్లను ఒక రౌండ్‌లో ఇస్తారు. ఇలా ఒకేసారి 96 టేబుళ్లపై 96వేల ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ఇలా చేపట్టే తొలి రౌండ్ ఫలితం నేటి సాయంత్రం 5గంటల వరకు వెలువడవచ్చని అంచనా. బండిల్స్ కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు ముగిస్తే గంట విరామం అనంతరం మూడు గంటలకు తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలైతే గంటన్నర నుంచి రెండు గంటల్లో తొలి రౌండ్ ఫలితం వెలువడవచ్చని అంచనా. ఇలా అనుకున్నది అనుకున్నట్లు జరిగితే అర్ధరాత్రి 12గంటల వరకు తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కావచ్చని భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,36,005 ఓట్లు పోలైన విషయం తెలిసిందే. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సమయంలోనే చెల్లని ఓట్లను వేరు చేస్తారు. ఆ తర్వాత చెల్లిన ఓట్ల నుంచే గెలుపు కోటాను నిర్ధారిస్తారు. చెల్లిన ఓట్లలో 50శాతం+1ను గెలుపు కోటా కానుంది. తొలి ప్రాధాన్యత ఓట్లలో ఏ అభ్యర్థికీ గెలుపు కోటా రాకపోతే అప్పుడు ఎలిమినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. ఇదే జరిగితే తర్వాత కూడా కౌంటింగ్ కొనసాగనుంది.

ఎలిమినేషన్‌కు మరింత సమయం

తొలి ప్రాధాన్యత ఓట్లు పూర్తయ్యే సరికి అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లపై, అదేవిధంగా గెలుపు కోటాపై స్పష్టత వస్తుంది. అప్పటికీ ఎవరూ గెలుపు కోటా ఓట్లు సాధించలేకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను మొదలు పెడుతారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభిస్తారు. ఆయనకు బ్యాలెట్‌లో పడిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను ఆయా అభ్యర్థుల వారీగా పంచుతూ వస్తారు. ఇలా ఒక్కో అభ్యర్థిని కింది నుంచి పైకి ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఏ అభ్యర్థికైనా గెలుపు కోటా ఓట్లు వస్తే అక్కడితో కౌంటింగ్‌ను నిలిపివేసి విజేతను ప్రకటిస్తారు. అయితే.. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో ఎలిమినేషన్ ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉంది. కిందటిసారి ఎలిమినేషన్ రౌండ్‌కే 44 గంటల సమయం పట్టింది. ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లోనూ విజేత తేలకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించనున్నారు. కానీ.. ఇంతవరకు తృతీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు.

పకడ్బందీ ఏర్పాట్లు

రెండు రోజుల పాటు జరుగనున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ హాల్ వెలుపుల, లోపల కలిపి మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. కిలోమీటర్ పరిధిలో 144సెక్షన్ విధించారు. కేశరాజుపల్లి శివారులోనే పాస్‌లు ఉంటేనే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే కౌంటింగ్ టేబుళ్లు, వాటికి అనుకుని బ్యాలెట్ పత్రాలను వేసేందుకు అభ్యర్థుల వారీగా ప్రత్యేక ర్యాక్‌లు, ఈ టేబుళ్లకు ఎదురుగా ఇనుప జాలీ ఏర్పాటు చేసి మరోవైపు కౌంటింగ్ ఏజెంట్లు కూర్చునేలా కుర్చీలు వేశారు. అభ్యర్థుల వారీగా బ్యాలెట్ పేపర్లను వేసేందుకు ప్రత్యేకంగా డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఎలిమినేషన్ ప్రక్రియ కూడా ఉండనుండడంతో ప్రతిదీ పక్కా ప్రణాళికతో సిద్ధం చేశారు. కౌంటింగ్‌కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన ప్రకటించారు. కౌంటింగ్ కేంద్రం ఏరియాలో 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ గుమికూడవద్దని ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కౌంటింగ్ ప్రక్రియలో..

– ఓట్ల లెక్కింపు సిబ్బంది బుధవారం ఉదయం 6 గంటలకు కౌంటింగ్ కేంద్రంలో రిపోర్ట్ చేయాలి. కౌంటింగ్ ఏజెంట్లు కూడా రావాలి.

– మొదటి బ్యాచ్ మొదటి షిఫ్ట్ ఉద్యోగులు ఉదయం 6నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విధుల్లో ఉంటారు.

– ఉదయం 8గంటలకు ప్రారంభం కాగానే ముందుగా బ్యాలెట్ పేపర్లను 25 బండిల్స్‌గా కౌంటింగ్ అసిస్టెంట్, కౌంటింగ్ సూపర్‌వైజర్ చేస్తారు.

– 25 బండిల్స్ కాకుండా తక్కువగా మిగిలిపోయిన బ్యాలెట్ పేపర్లను తక్కువ ఉన్న బండిల్స్‌గా ఒక స్లిప్‌పై రాసి పెడుతారు.

– 25 చొప్పున చేసిన బండిల్స్‌ను ఒక ట్రంక్ బాక్సులో ఏఆర్ఓ టేబుల్‌పై ఉంచుతారు.

– 25 కన్నా తక్కువ ఉన్న బండిల్స్‌ను ప్రత్యేకంగా మరో డ్రమ్ములో వేస్తారు. వీటిని తర్వాత 25 చొప్పున బండిల్స్ చేస్తారు.

– బండిల్ చేసిన అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు రెండో షిఫ్ట్ కౌంటింగ్ స్టాఫ్ విధుల్లోకి వస్తారు.

– మధ్యాహ్నం 3 గంటల నుంచి తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలు పెడుతారు. అర్ధరాత్రి తర్వాత ఒంటి గంట వరకు ఈ లెక్కింపు పూర్తి కావచ్చని అంచనా.

– రెండో విడుత సిబ్బంది డ్యూటీ అర్ధరాత్రి ఒంటి గంటకు ముగియనుంది.

– ఒక్కో రౌండ్‌లో టేబుల్‌కు వెయ్యి చొప్పున 96వేల ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

– ఈ లెక్కన మూడు ఫుల్ రౌండ్స్‌తో పాటు నాల్గవ రౌండ్‌లో 62 టేబుళ్లపై లెక్కింపు పూర్తికానుంది.

– ఇలా తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపునకు 8గంటల సమయం పట్టవచ్చని అంచనా.

– చెల్లని ఓట్లు ప్రత్యేకంగా ఒక ట్రేలో ఉంచుతారు.

– తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక చెల్లిన ఓట్లలోంచి 50శాతం+1ని కలిపి గెలుపు కోటా నిర్ధారిస్తారు.

– గెలుపు కోటాకు అనుగుణంగా ఏ అభ్యర్థి అయినా ఓట్లు సాధిస్తే కౌంటింగ్ ఆపేసి విజేతగా ప్రకటిస్తారు.

– ఒకవేళ ఎవరికీ కోటా ప్రకారం ఓట్లు రాకుంటే ఎలిమినేషన్ ప్రక్రియలో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు.

– ఒకవేళ ఇలా ఎలిమినేషన్ రౌండ్ అవసరం పడితే మూడో షిఫ్ట్ సిబ్బంది విధుల్లోకి వస్తారు. వీరు ఇది పూర్తయ్యే వరకు విధుల్లో ఉంటారు.

– కాగా 2021లో 90గంటల పాటు సుదీర్ఘ సమయం కౌంటింగ్ జరుగడంతో ఈ సారి అదనపు టేబుళ్లు ఏర్పాటు చేశారు.

– దీంతో ప్రస్తుతం 36 గంటల్లోపే కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కావచ్చని అంచనా.

మద్దుకూరులో బీజేపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

చంద్రుగొండ, జూన్ 4: పార్లమెంటు ఎన్నికలు, ఏపీలో శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయాన్ని కాంక్షిస్తూ మద్దుకూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం బీజేపీ, టీడీపీ నాయకులు మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించగా టీడీపీలోని మరో వర్గం నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ చోటు చేసుకుగా ఒకరినొకరు నెట్టుకొన్నారు. బీజేపీ కార్యకర్తలు టీడీపీ జెండాలతో ర్యాలీ ఎలా తీస్తారని నిలదీశారు. దీంతో అక్కడ బీజేపీ నాయకులు, ఇక్కడ